నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | సెప్టెంబర్ 22, 2023 | www.navatelangana.com

కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



నేడు హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజవంతం చేయాలని కల్లు గీత కార్మికులకు కల్లు గీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు వేములకొండ పుల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం కొంపల్లి గ్రామంలో హలో గీతన్న కల్లు గీత కార్మికుల మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సభ్యులందరికి ద్విచ క్ర వాహనాలు ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ నేడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాదర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య సైదయ్య, మట్ట గురువయ్య, దేవరకొండ లింగమయ్య, జల్లెడ సైదయ్య, కప్పుల వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'నిరంతర విద్యుత్ సరఫరా చేసి పంటలు కాపాడాలి'

నవతెలంగాణ-వేములపల్లి



నిరంతర విద్యుత్ సరఫరా చేసి పంటలు కాపాడాలని రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్‌రెడ్డి, జిల్లా నాయకులు రొండి శ్రీను అన్నారు .విద్యుత్ సరఫరాలో సమయపాలన లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని బుగ్గ బాయ్‌గూడెం సబ్ స్టేషన్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటల ఉచితవిద్యుత్ సరఫరా చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సాంకేతిక సమస్యలను సరిచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్‌రెడ్డి, రేముడాల బిక్షం, పుట్టల సైదులు, బొంగర్ల వెంకటయ్య, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సోమనబోయిన వెంకన్న, రేఖ కృష్ణమూర్తి, రేఖ సురేష్, కోట్ల రవీందర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు


చండూరు

నవతెలంగాణ-చండూరు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు. గురువారం చండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన 11వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా బతుకమ్మలాడుతూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. నల్లగొండ జిల్లా నాటి నైజాం సర్కార్‌ను తరిమికొట్టిన పోరు గడ్డ అని వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అందుకున్న అంగన్వాడీ మహిళలని, వారిని ప్రభుత్వం బెదిరిస్తే భయపడేది లేదని ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పోరాడుతున్న అంగన్వాడీ సంఘాల జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని లేనిపక్షంలో అంగన్వాడీలు చేసే పోరాటాల్లో సీపీఐ(ఎం) ప్రత్యక్షంగా పాల్గొంటూ వారికి అండదండలుగా ఉంటూ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయగౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న, సీఐటీయూ సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకన్న, బరిగెల రమణమ్మ, నాగమణి, కేదారి, జగదీశ్వరి, తారక, పీ.జ్యోతి, కే.రాజేశ్వరి, బీ.శోభ, కే.శారద, జంగమ్మ పెద్దమ్మ, ఉష, వనజాత తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యల తక్షణమే పరిష్కారం కావాలని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వినాయకునికి వినతిపత్రం గురువారం అంగన్వాడీలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనమ్మ, ప్రసన్నలక్ష్మి, అచ్చమ్మ, అరుణ, శ్రీదేవి, కాశమ్మ, వెంకటమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ కలెక్టరేట్

నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం

నల్లగొండ కలెక్టరేట్ : చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను నిర్బంధాలతో సమ్మెను అనచాలి అనుకోవడం ప్రభుత్వ అవేకమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీమ్ అన్నారు. గురువారం సీడీపీఓ ఆఫీస్ ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 11వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కలెక్టరేట్ల ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టిన, భయభ్రాంతులకు గురిచేసిన వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్‌ల మద్దతు...

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. పేద పిల్లలకి, మహిళలకి పౌష్టికారాన్ని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల పోరాటంలో తమ సంఘాలు ప్రత్యక్షంగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రమీల, రేణుక, లక్ష్మి, సునంద, విజయ, సునీత ,సరిత, పార్వతమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, గాద నరసింహ, తెలకలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజు చేరుకుంది. ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉరితాలు బిగించుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. మాతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని మా జీతాలు పెంచకపోతే మాకు ఆత్మహత్యలే శరణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయ్యద్, ధీరావత్ లింగా నాయక్ జిల్లా యాదగిరి, అంగన్వాడీ టీచర్స్ పార్వతి, ప్రమీల, మల్లేశ్వరి, నిర్మల, అరుణ, రాధాబాయి, రాణి, సిహెచ్ సుజిత, వజ్రమ్మ, కారంపొడి భాగ్యమ్మ వీ. భవాని, ఎస్‌కే.సైదాబీ, లక్ష్మమ్మ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి : సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. అంగన్‌వాడి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ని రవేదిక సమ్మె గురువారం 11వ రోజు చేరుకుంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడి సిబ్బంది ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది లక్ష్మి, సైదమ్మ వేముల లక్ష్మి, నూనె యాదమ్మ విజయ ప్రజ్ఞాపురం ఉమా తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీల వేతనాల పెంచాలని ఏఐటీయూసీ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇడికూడా అరుణ డిమాండ్ చేశారు. దేవరకొండలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 11వ రోజు గురువారం నిర్వహించిన అంగాన్‌వాడీల సమ్మెలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాగమణి, చిట్టి, విజీత, శాంతా బయి, మణమ్మ, స్వప్న, ప్రభావతి, లావణ్య, శ్రీదేవి, బగ్యమ్మ మహిత, రెడ్డీ బాయి, జ్యోతీ, గోపిక, రమా, వెంకట్, శాంతా బాయి, సువార్త, పార్వతి, లక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, యోగి, మహేష్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పాడిశెట్టి నాగమణి, అరుణ, శోభ, చంద్రమ్మ, శుభాషిణి, జయమ్మ, లతిఫ, మంగ, లక్ష్మి, వెంకటమ్మ పాల్గొన్నారు.


హాలియా

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మున్సిపల్ ఎంప్లాయిస్ రాష్ట్ర కన్వీనర్ జీ. ప్రభాకర్, కమిటీ సభ్యులు సిహెచ్. శ్రీనివాస్, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో నల్గొండ జిల్లా స్థాయి మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓఎస్ కోశాధికారి మేడి జయరావు, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు తిరినగరు రమాదేవి, పట్టణ సహాధ్యక్షురాలు టి, రేణుక, పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గయ్య, పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ధీరావత్ సైదులు నాయక్తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ...

మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులుగా పీ.ప్రభాకర్, కార్యదర్శిగా ఎం.సుమన్, సహాధ్యక్షులుగా ఖజారిపుద్దీన్, కోశాధికారిగా జీ. శ్యామ్, ఉపాధ్యక్షులుగా ఎంఏ. రషీద్, కే.విజయ్‌కుమార్, ఆర్.కళ్యాణి, సహాయ కార్యదర్శులుగా కే.యాదయ్య, జీవీ. రామచంద్రరావు, వెంకటరమణ, ఆఫీస్ కార్యదర్శిగా ఎస్. జోజి,స్పోర్ట్స్ కార్యదర్శిగా సిహెచ్. శ్రీ రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వీ. యాదగిరి, పబ్లిసిటీ సెక్రటరీగా ఎం. శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎస్. లింగయ్య, వీ. సాయి బాబా, పీ. సరిత, సిహెచ్. భవాని ఎన్నికయ్యారు. వీరికి టీఎన్జీవోస్ జిల్లా యూనియన్ అభినందనలు తెలిపింది.

గణిత అధ్యాపకులు జానయ్యకు డాక్టరేట్

నవతెలంగాణ-నకిరేకల్



కేతపల్లి మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన చెవుగోని జానయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. గణిత విభాగము అసోసియేట్ ప్రొఫెసర్ జీ.ఉపేందర్‌రెడ్డి పర్యవేక్షణలో "థర్మల్ డిఫ్యూజన్ అండ్ డిఫ్యూజన్ థర్మో ఎఫెక్ట్స్ ఆన్ న్యానోఫ్లూయిడ్ ఫ్లో ఇన్ ప్రజెన్స్ ఆఫ్ మ్యాగ్నెటిక్ ఫీల్డ్ ఎ న్యూమరికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. జానయ్యకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా షేర్ లింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నికాత్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, వివిధ విభాగాల అధ్యాపకులు, తల్లి తండ్రులు అంజయ్య, రాములమ్మ గుడివాడ గ్రామస్థులు, కుటుంబ సభ్యులు డాక్టర్ జానయ్యను అభినందించారు.

కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించడం పట్ల హర్షం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.20లక్షల నిధులు కేటాయించడం పట్ల చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు. అయితే కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కోసం తేదీని, సమయాన్ని, నిర్ణయించుటకు రాజకీయ పార్టీలకు అతీతంగా మండలంలోని ప్రతి ఒక్క గౌడ కుల పెద్దలతో, ప్రజా ప్రతినిధులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో, గీత కార్మిక సొసైటీ అధ్యక్షులతో, సభ్యులతో నేడు 22వ తేదీన ఉదయం 7గంటలకు నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో సమావేశం ఉందని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ శంకుస్థాపనకు హాజరుకావాలని పేర్కొన్నారు.

కేఆర్ ఎస్టేట్ స్వర్ణోత్సవ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేఆర్ ఎస్టేట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారు. కేఆర్ ఎస్టేట్‌లో రెడీమేట్స్, ఎంపోరియం, బట్టల దుకాణాలు సుమారు 60 కుపైగా ఉన్నాయి. స్వర్ణోత్సవాల సందర్భంగా బుధవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. కూపన్‌కు సంబంధించిన బ్రోచర్‌ను కేఆర్ ఎస్టేట్ అధినేత కర్నాటి రాజా ఆవిష్కరించారు. లక్కీ కూపన్ ద్వారా ఐదు ప్రధాన బహుమతుల పాటు 100 కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు అల్లాని రమణ, అల్లాని సతీష్, కట్ట యాదిగిరి తెలిపారు. కాంప్లెక్స్‌లో ఏ దుకాణంలోనైనా వంద రూపాయలు కొనుగోలుపై ఒక లక్కీ కూపన్ అందజేస్తున్నామని తెలిపారు. బుధవారం నుంచి జనవరి 15 వరకు కూపన్లు ఇస్తామని, జనవరి 16 లక్కీ డ్రా తీయనున్నట్టు తెలిపారు. ఇందులో ప్రథమ బహుమతి స్కూటీ, ద్వితీయ బహుమతి ఏసీ కండిషన్, మూడవ బహుమతి ఫ్రిజ్, నాలుగో బహుమతి ఎల్‌ఈడి టీవీ, 5వ బహుమతి కూలర్ అందజేయనున్నట్లు తెలిపారు. దీనితోపాటు మరో 100 కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల వినియోగదారులు కేఆర్ ఎస్టేట్‌లో వస్తువులు కొనుగోలు చేసి కూపన్లు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బోడ్ల విరేశ్, అల్లని ఫణికుమార్, వేముల దయాకర్, కొంక రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై లైన్‌మెన్‌ను నిలదీత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని షేర్ బావిగూడెం, కొండపాక గూడెం గ్రామాల్లో నిత్యం కరెంటు కోతలపై గురువారం విద్యుత్ బిల్లులు వసూలు కోసం షేర్వాయిగూడెం వచ్చిన లైన్మెన్ వెంకన్నను ఆ గ్రామస్తులు అడ్డుకొని నిర్బంధించారు. బుధవారం రాత్రి మొత్తం గ్రామంలో కరెంటు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కరెంట్ సరఫరాలో నిర్లక్ష్యాన్ని వీడనాడాలని డిమాండ్ చేశారు.

పాల్వాయి స్రవంతిరెడ్డికి మాతృవియోగం

నవతెలంగాణ-చండూర్



మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సతీమణి పాల్వాయి సృజామని (80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డికి మాతృవియోగం జరిగింది. శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సీపీఐ కార్యదర్శి నేలకంటి సత్యం, వివిధ పార్టీల నాయకులు ఆమె భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. చండూర్ మండలం ఇడికూడ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఆమె అంత్యక్రియలు ముగిశాయి.

త్రిపురారం ఎస్సైగా వీర శేఖర్

నవతెలంగాణ-త్రిపురారం



త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా గురువారం వీరశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో సీసీఎస్ నల్లగొండ ఐటీ సెల్ విభాగంలో పనిచేసి బదిలీల్లో భాగంగా త్రిపురారం వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్సై శోభన్‌బాబు బదిలీ పై నల్లగొండ సీసీఎస్‌కు వెళ్లారు. ఈ సంద్భంగా ఎస్సై వీర శేఖర్ మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వీర శేఖర్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

- 14.20 లక్షల సొమ్ము రికవరీ
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్‌గా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. వీరి వద్ద నుండి 20 తులాల బంగారు ఆబరణాలు, 1 కేజీ వెండి ఆబరణాలు, ఒక ల్యాబ్ టాప్, రెండు సెల్ ఫోన్స్, మూడు ఇనప రాడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రికవరీ చేసిన సొమ్ము విలువ రూ. 14.20 లక్షలు ఉంటుందని తెలిపారు. కే.ఇమ్రాన్ ఖాన్ వృత్తి హోటల్ మ్యానేజ్మెంట్ నివాసము మాన్నాడీ, చెన్నై, తమిళనాడు, ఈ. సూర్య సినిమాలలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తాడు. ఇతని నివాసము చెన్నై, తమిళనాడు స్వగ్రామం శ్రీ రామ్ నగర్ మిర్యాలగూడ పట్టణం అని తెలిపారు. ఇద్దరిపైన క్రైమ్ నెంబర్ 276/20223 యూ/ సెక్షన్, 457, 380 ఐపీసీ కింద వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. గురువారం నల్గొండ పట్టణంలోని సిమెంట్ రోడ్డులో పోలీసులు అనుమానాస్పదముగా తిరుగుచున్న ఇద్దరు వ్యక్తులను అపి విచారించగ వారి ఇద్దరి నుండి సరియైన సమాదానాలు రాకపోవడంతో వారిని ఇద్దరినీ అదుపులోకి తీసుకొని మరొకసారి విచారించగా గతంలో ఫిర్యాదు దారుని ఇంట్లో నే కాకుండా ఇంకా చౌటుప్పల్, అబ్దుల్లాపూర్మెట్,నార్కెట్పల్లి, నకరేకల్, నల్గొండ లలో మొత్తం 21 దొంగతనాలకు పాల్పడ్డట్టు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ జితేందర్‌రెడ్డి, నల్గొండ 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిసియస్ హెడ్ కానిస్టేబుల్స్ జి.విష్ణువర్ధన గిరి, లింగారెడ్డి, పుష్పగిరి, కానిస్టేబుల్స్ ఇమ్రాన్,నరేశ్‌లు చేదించారు. కాగా వీరిని ఎస్పీ అపూర్వరావ్ అభినందించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం అన్నారు. చండూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అర్హులైన వారందరికీరేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రుణ మాఫీతో సహా వడ్డీ మాఫీ చేయాలని, గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిరుపేదలను ఆదుకోవాలన్నారు. మతోన్మాద మోడీ సర్కార్‌ను గద్దె దించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, నరసింహ, గౌసియా బేగం తదితరులుపాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎస్సీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ల అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి అక్రమ డిప్యూటేషన్ ద్వారా వచ్చిన నిడమానూరు ఎస్సీ బాలుర వార్డెన్‌కు 4 హాస్టళ్లను ఇన్‌చార్జి ఇచ్చారని తెలిపారు. సూర్యాపేట జిల్లా మంతపల్లి మండలంలో పనిచేస్తున్న వార్డెన్ ఆరోగ్య సమస్య వుందని నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం కేంద్రాంలో వున్న ఎస్సీ బాలుర హాస్టల్‌కి డిప్యూటేషన్ ద్వారా వచ్చారని ఆరోపించారు. ఆ వార్డెన్‌కు ఆరోగ్య సమస్య ఉందని తెలిసి కూడా అధికారులు నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉన్న మరో 3 హాస్టళ్లకు ఇన్‌చార్జిగా నియమించడం విడురంగ ఉందన్నారు. ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల ను పక్కదారి పట్టిస్తూ విద్యార్థుల కు నాసిరకం అయిన భోజనం అందిస్తున్నారని, వార్డెన్ ఎప్పుడూ వచ్చి వెళతారో తెలియని పరిస్థితి దాపురించిందన్నారు. హాస్టల్ వార్డెన్ ఏ ఒక్క హాస్టల్ విద్యార్థుల కు అందుబాటులో ఉండే పరిస్థితి లేదన్నారు. వార్డెన్ అందుబాటులో లేకపోతే విద్యార్థులు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. నల్లగొండ పట్టణంలో స్థానికంగా ఉండే ఏ వార్డెన్ కైన ఇన్‌చార్జి ఇస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. కావునా తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద, మధ్యతరగతి, దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పై విషయాలపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, లోకేష్, మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

- 28 నుండి నిరవధిక సమ్మె



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా సెప్టెంబర్ 27 లోపు చెల్లించని పక్షంలో 28 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య తెలిపారు. గురువారం నల్లగొండ మండల విద్యాధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 8 విడుదల చేస్తూ పెంచిన 2000 రూపాయల వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికీ అవి ఇవ్వలేదన్నారు. అది తక్కువ పెంచిన రెండువేల తో కలిపి నెలకు 3000 రూపాయల వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని, అవసరమైన చోట వంట సామాగ్రి సబ్సిడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ పట్టణ మండల నాయకులు ఏ. అనురాధ, విజయలక్ష్మి, పుష్పలత, ఇందిరా, ఎల్లమ్మ,సైదమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యానికి "లయన్స్ క్లబ్" విస్తృత సేవలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్య వైద్యానికి లయన్స్ క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నామని కార్యక్రమం ముఖ్యఅతిథి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మెన్ మోహన్ రావు తీగల అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గ్రేటర్ పరిధిలో లయన్స్ క్లబ్ సిజేఎస్ దివ్యాంగా, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ కార్యవర్గం ప్రమాణ, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు తీగల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం లయన్స్ క్లబ్ సేవలు అందిస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్‌పీ. శివప్రసాద్ మాట్లాడుతూ దేశ విదేశాలలో లయన్స్ క్లబ్ సేవలతో పలువురి ప్రశంసలు పొందినట్టు తెలిపారు. మిర్యాలగూడతో పాటు ముఖ్య పట్టణాలలో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లను చేయించడంతోపాటు విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ లయన్స్ సేవలు విస్తరించాయన్నారు. కొత్తగా ఏర్పడిన సిజేఎస్ఎస్ దివ్యాంగా, వనిత డైమండ్ కార్యవర్గ సభ్యులు సేవలను విస్తరించాలని, ప్రజల మననలు పొందాలన్నారు. లయన్స్ క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగా అధ్యక్షులుగా కోలా సైదులు ముదిరాజ్‌తో పాటు కార్యవర్గం, వనిత డైమండ్ కార్యవర్గం, ప్రధాన కార్యదర్శి మాశెట్టి గీత (డైమండ్) ప్రమాణ స్వీకారోత్సవం చేయడంతో లయన్ లీడర్స్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ ఎక్స్టెన్షన్ పర్సన్, డిస్టిక్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ కేఎన్.ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ కార్యదర్శి లింగయ్య, బీఎం. నాయుడుతో పాటు జాతీయ చెస్ క్రీడాకారిణి కోచ్, లయన్ దివ్య మాశెట్టి, లయన్స్ లీడర్స్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ జాడీ రాజు, సాదినేని శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, వర్షిత హాస్పిటల్స్ చైర్మెన్ కూటాల రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు కోల వెంకన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జ్యోతి హాస్పిటల్స్ అధినేత లయన్ డాక్టర్ ముప్ప రామారావు నేతృత్వంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

'బోడ రాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు బోడ రాజు చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని జిల్లా బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో జిల్లా మహిళా నాయకురాలు పోకల ఎలిజబెత్, గోస్కొండ కవిత మాట్లాడారు. బోడరాజు మహిళలను అవమానించడం బాధాకరమన్నారు. దళిత నాయకులని పని కట్టుకొని విమర్శించడం సూర్యుని మీద ఉమ్మేసినట్టే అని మండిపడ్డారు. ఆర్ఎస్పిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంతటి వారైనా క్షమాపణ చెప్పేంతవరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇన్చార్జి పంబల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటబాక యాదగిరి, కోటమ్మ, మండోదరి సునీత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | సెప్టెంబర్ 22. 2023 | www.navatelangana.com

పిచ్చి కుక్కల దాడిలో పదిమందికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-నూతనకల్

పిచ్చి కుక్కలు దాడిచేయడంతో 10 మందికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలో పెదనెమిల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎరుపుల ఉప్పమ్మ, మెంటబోయిన సోమయ్య, చిప్పలపల్లి కౌసల్య, లతో పాటు మరో ఎనిమిది మంది పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచడంతో చికిత్స నిమిత్తం బాధితులను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాగా తీవ్ర గాయాలైన బాధితులను మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు వారు తెలిపారు. గ్రామంలో పిచ్చి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అధికారులు చొరవ తీసుకొని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వెంటనే విచారణ జరపాలి



నవతెలంగాణ-అర్వపల్లి

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. రామన్నగూడెం గ్రామములో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై గురువారం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించడానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడంతో సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామంలో దళిత బంధు గృహలక్ష్మి బీసి బందు స్థానిక టిఆర్ఎస్ నాయకులకే ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జమునగుంట్ల కృష్ణయ్య వజ్జె ఆదమ్మ వజ్జె వినయ్ యాదవ్ పనస భద్రయ్య వజ్జె వెంకన్న అంకిరెడ్డి వెంకులు పోల్ దాస్ జానయ్య జాటోత్ సుధాకర్ రామవాత్ వెంకన్న రామవత్ రాములు గుగ్గిళ్ళ నాగయ్య చెడిపల్లి ముత్తయ్య మంద కాశయ్య అప్పరపోయిన భద్రమ్మ చౌడమ్మ సోము జానయ్య, రాములమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకేనా ?

- అర్హులైన పేదలకు ఇవ్వరా ?
- ప్రశ్నించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి, డబల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరియైన పద్ధతి కాదని అధికార పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హెచ్చరించారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని డిమాండ్ చేస్తూ.. గురువారం ఆత్మకూర్(ఎస్) తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ పార్టీలో చేరిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై దళితులు, బీసీలు, మైనార్టీలు, పేదలు, అందరిని కలుపుకొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించాలని ప్రశ్నించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి అవి రే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సాన బోయిన ఉపేందర్, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, గుండు లింగయ్య, యాతాకుల మల్లయ్య, తండా చంద్రయ్య, దండ శ్రీనివాస్ రెడ్డి, గోలి భాగ్యమ్మ బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య, రాచకొండ సైదులు, నాగరాజు, హరికృష్ణ, సాయి, మహేష్, ప్రణీత్, యాపిల్ పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డు నిర్మాణం చేపడతాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలోనే ఎన్జీవోస్ కాలనీ మెయిన్ రోడ్ నిర్మాణం 35 లక్షల రూపాయల వ్యయంతో త్వరలో చేపడతామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు గురువారం ఎన్జీవోస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో సీఎం కేసీఆర్ ప్రకటించిన 25 కోట్ల రూపాయల నిధులతో హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగాపనిచేస్తూ తాను ముందుకు వెళుతున్నాను అన్నారు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సన్నద్ధమౌతున్న విద్యార్థులు గత కొంతకాలంగా ఆన్‌లైన్ సౌకర్యం లేకపోవడంతో తాము ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ తరగతులను వినలేక పోతున్నామని తెలపడంతో.. దీనిపై స్పందించిన వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావూరి శివప్రసాద్ వెంటనే ఫౌండేషన్ తరపున ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా ఆరు నెలల ఇంటర్నెట్ సౌకర్యం కల్పించినట్టుగా తెలిపారు. దీంతో విద్యార్థులు డాక్టర్ శివప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వకుండా అర్హులైన పేదలందరికీ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్, త్రీ టౌన్, సూర్యాపేట రూరల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలను కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసే వారని తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మేకన బోయిన సైదమ్మ, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, సురేష్, వెంకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శెషిరెడ్డి

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తీగల శెషిరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు. గురువారం ఢిల్లీలోని ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో, ఆ పార్టీ సూర్యాపేట జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళాడు. తమ గ్రామస్థాయి కార్యకర్తల కోరిక మేరకే పార్టీ మారినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఎంపీ ఉత్తమ్ తమ గ్రామానికి వస్తున్నారని, ఆరోజు మరింత మంది కార్యకర్తలు జాయిన్ అవుతారన్నారు.

తప్పుడు ఆలోచనలు మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరియైన పద్ధతి కాదని, అధికార పార్టీ నేతలు ఇలాంటి తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు హెచ్చరించారు. గురువారం ఆ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మొత్తం బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అనడంలో అర్థం లేదన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నితాసిల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, సీపీఐ(ఎం) నాయకులు సంగమయ్య, వెంకన్న, వీరయ్య, కుటుంబరావు, వెంకటేశ్వర్లు, వీరబాబు, కొండయ్య పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని టౌన్ ఎస్సై రామాంజనేయులు ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణనాధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై రామాంజనేయులు, అంజన్ గౌడ్ లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

నరేష్‌ను పరామర్శించిన మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు పరామర్శించారు. ఎల్సోజు నరేష్‌కు ఇటీవల ఆపరేషన్ జరగిందని తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో దేవేందర్, పడాల్ రమేష్, ఎండి జావిద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సెక్టార్ పరిధిలో పోషణ మహోత్సవం

నవతెలంగాణ- హుజూర్‌నగర్

అంగన్వాడీ సెక్టార్ పరిధిలో పోషణ మహోత్సవ కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో ఒక పూట భోజనం అందిస్తుందన్నారు. అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మొత్తం అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింతరకు పలు రకాలైన అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సోమమ్మ ఆరోగ్యశాఖ అధికారి నూర్జహాన్ కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

ఆపదలో ఆపద్బాంధవుడు పిల్లుట్ల రఘు

నవతెలంగాణ-చింతలపాలెం

ఆపదలో ఆపద్బాంధవుడు పిల్లుట్ల రఘు అన్న అని ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్చార్జి కుక్కల వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బుగ్గమాదారం గ్రామానికి చెందిన బండారి రాకేష్(17) నిరో సమస్యతో బాధపడుతున్నాడని దీంతో రెండు కాళ్ల పనిచేయడం లేదని, అతను హైదరాబాదులో నిమ్స్, విజయవాడలో అనిల్ నిరో హాస్పిటల్ లో చికిత్సలు పొంది ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారని నెమ్మోజు గణేష్ ద్వారా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘును సంప్రదించగా వెంటనే నేను మీకు ఉన్నాను అంటూ తక్షణ సహాయం కింద 40,000/ వేల రూపాయలు ఓజో ఫౌండేషన్ ద్వారా సహాయం అందించినట్టుగా తెలిపారు. రాబోయే ఎలక్షన్లలో మీ కుటుంబ బిడ్డగా ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అన్నివేళలా, ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు ఆవులపాటి శ్రీను, నెమోజు సాయి విరాట్, నెమ్మొజు గణేష్, శెట్టిపల్లి సుదర్శన్, అరిగల గురవయ్య, మారిశెట్టి నరేందర్, తదితరులు పాల్గొన్నారు



జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగానికి మాతృ వియోగం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ తల్లి వీర భద్రమ్మ మరణం గోపగాని కుటుంబ సభ్యులకు తీరని లోటని మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గోపగాని వెంకటనారాయణ గౌడ్ స్వగ్రామం ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామంలో వీర భద్రమ్మ పార్థివ దేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిషోర్ కుమార్ తో కలిసి మంత్రి జగదీష్ రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి, వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పి.ఆర్టీ.యూటి. ఎస్ ఆత్మకూర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు గోపగాని సుధాకర్ గౌడ్ తో పాటు మరో నలుగురు సోదరులకు కు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మంత్రితోపాటు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నేతలు వీరభద్రమ్మకు పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

గ్రంథాలయంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల శాఖ గ్రంథాలయంలో మౌలిక వసతుల కోసం కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన గ్రంథాలయంలో తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి , హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో నూతన భవనంకు త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలియజేశారు.వివిధ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే వాళ్లకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, ప్రధాన కార్యదర్శి కొనతం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ సభ్యులు బోరెడ్డి శ్వేత, కాలం నాగయ్య, భానోత్ గోపి, సిబ్బంది పిట్ట హుస్సేన్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

తంగెళ్లగూడెంలో ఆరోగ్య మేళా

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో చీదెళ్ళ ఉపకేంద్ర కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ మడిపడిగ ప్రియాంక అధ్వర్యంలో గురువారం ఆరోగ్య మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక సమస్యలపై పాఠశాల విద్యార్థులకు, గ్రామప్రజలకి అవగాహన కల్పించారు. మేళాలో భాగంగా పలు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాధే ఈశ్వరమ్మ ధర్మయ్య, ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఆశా లలిత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ డ్రెయినేజీ పనులకు గ్రామ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు లక్కపాక వినోద్, గ్రామస్థులు లక్కపాక నర్సయ్య, సైదులు, జానకిరాములు, పిచ్చయ్య, దేవయ్య, సాయి పాల్గొన్నారు.

దివ్యాంగులకు సాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశం కోసం ఆర్మీ లో తన వంతు కృషి చేశానని ప్రస్తుతం పేదల కోసం తనవంతు సహాయం చేస్తున్నా అని రిటైర్డ్ ఆర్మీ జవాన్ రామకృష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం తన కుమార్తె కిత చేత్ర పుట్టినరోజు సందర్భంగా శనగల రాధాకృష్ణ ఆశ్రమంలోని దివ్యాంగులకు, పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న బిక్షాటన చేసే వారికి తన కూతురు తల్లితో కలిసి నగదు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాదరి కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, తిరుమలగిరి మండలం ఎంపీపీ స్నేహలత ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పసు నూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు చెన్నై పట్టణంలో ని కాంగ్రెస్ కమిటీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా చెన్నై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప తేపురం పుల్లయ్య మామిడి సాయి లు ఇరువురు కలిసి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ 9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మల్లెపాక మల్లయ్య పతేపురం నరసయ్య మామిడి శ్రీనివాస్ నరాల అశోక్ మల్లె పాక సతీష్ బుర్ర సోమనాదం బి క్కి లక్ష్మయ్య శివ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం సిఐటియు జిల్లా నాయకులు అంగన్వాడి యూనియన్ నాయకులు సిడిపిఓ పారిజాతం కి రెండోసారి సమ్మె నోటీసు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, మంజుల ,హేమలత ,అరుణకుమారి ,పద్మజ, నసీమా, లలిత ,బుజ్జమ్మ తిరుమలమ్మ ,నాగమణి, తిరుపతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశ సాధన కోసం కృషి చేయాలని హుజూర్ నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ అన్నారు.గురువారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు కార్యదర్శి యరమాద గిరీ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మూషం నరసింహ,చెరుకుపల్లి నరసింహ,రాష్ట్ర మహిళా నాయకురాలు నక్క రమాదేవి,మాజీ అధ్యక్షుడు బలెన సైదులు,నక్క గిరి, రావిరాల యుగంధర్,నక్క శ్రీను, కొంగరీ శ్రీను, యరమాద శేఖర్,రెబ్బ సత్య నారాయణ, చిట్టిపోలు ఉపేందర్,ఇప్ప నాగరాజు, సిలివేరు సోమ శేఖర్,చిట్టి పోలు శ్రీను,రాపోలు శంకర్, ఏలే శివ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వర్ధంతిని తిరుమలగిరి చేనేత సహకార సంఘం మరియు మండల చేనేత కళాకారుల సంఘం అధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం మంత్రి పదవిని సైతం వదులుకొని ఉద్యమానికి నడుము కట్టిన మొట్టమొదటి నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దుస్సా రామ్మూర్తి, మద్దూరి కృష్ణ మూర్తి, వంగరి సోమకృష్ణ, ఎనగందుల రవి, మంచే అంబాదస్, వంగరి కోటయ్య, మద్దూరి శంకరయ్య చిలుకమారి జయరాములు, వీరబతిని మల్లయ్య కోటసిద్ధి రాములు, కోట రాములు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకం

నవతెలంగాణ-అర్వపల్లి



అర్హులైన నిరుపేద అందరికీ గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలతో పాటు నేడు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండలంలో బుధవారం శ్రీరామ ఫంక్షన్ హాల్ లో గృహలక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ముందస్తుగా 249 మందికి గృహలక్ష్మి పథకం అందుతుందని అదేవిధంగా మండలంలో 16 వందల మంది కూడా ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు 300 మంది బీసీ పథకాలను దళిత బంధు పథకాలను కూడా రెండవ దశలో అందజేశామన్నారు గ్రంథ ప్రభుత్వాలు ఏర్పడిన నాటి నుండి ఈ పథకాలు ఏ ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేదన్నారు తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి పేదలందరికీ అందేలా చూస్తూ అభివృద్ధి చేకూరు ఎలా చూస్తున్నారు పేద ప్రజల అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని తిరిగి బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణను మరింత ముందుగా తీసుకుపోయేలా కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ ఆర్డిఓ వీరేంద్ర చారి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో ఉమేష్ ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంట సురేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ పాల్గొన్నారు.



మద్దిరాల: ఇల్లు లేని ప్రతి పేదవాడికి గృహ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసన సభ్యులు గాధరి కిశోర్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రము లో మండలంలోని వివిధ గ్రామాల లోని ఇల్లు లేని లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో ఇంటి నిర్మాణానికి సుమారు 22 వందల మంది దరకాస్తు చేసుకోగా 1650 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించినట్లు తెలిపారు.మొదటి విడత 274 మంది లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలు అందించినట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ప్రతి లబ్ధిదారులకు గృహ లక్ష్మి ద్వారా ప్రభుత్వం సహాయం అందజేస్తుంది తెలిపారు.అనంతరం 21 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్,పి డి కిరణ్ కుమార్ అర్ డి ఒ వీర బ్రమ్మా చారి ఎంపిపి గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్ పి టి సి కన్నా సురంభా వీరన్న తహశీల్దార్ అమీన్ సింగ్,ఎంపిడిఒ సరోజ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి పి ఎ సి యస్ చైర్మన్ కనకటి వెంకన్న,గ్రంధాలయం డైరెక్టర్ రవీందర్ రావు,మండల గ్రంధాలయం చైర్మెన్ కోడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ మాదిగల ద్రోహిగా మిగులుతుంది

- ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకోలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ వర్గీకరణ చేయని బీజేపీ ప్రభుత్వం మాదిగల ద్రోహిగా మిగులుతుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎలమర్తి రాము మాదిగ అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు ఆగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం కోటయ్య మాదిగ, చిలుకూరు మండల ఇన్చార్జి మల్లెపంగు సూర్య మాదిగ, పట్టణ ఇన్చార్జి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎంఎస్పి చిలుకూరు మండల ఇన్చార్జి సిద్దేల శ్రీను మాదిగ, ఎంఎస్ ఎఫ్ జిల్లా కో ఇన్చార్జి పందిటి నవీన్ కుమార్, నడిగూడెం గ్రామ అధ్యక్షులు దున్న వంశీ మాదిగ, పట్టణ నాయకులు బచ్చలకూరీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో మ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ రుద్రపంగు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల బాలచంద్రుడు, విహెచ్పిఎస్ ఉమ్మడి మండల నాయకులు చిలక నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పెదపంగు శ్రీను, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల ప్రేమ్ కుమార్, చింతిరాల రవి, చింతిరాల సురేందర్, కందుకూరి మణికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లకావత్ సైదులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇంచార్జీ పాల్వాయి బాలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ ధ్వర్యంలో సూర్యాపేట దంతాలపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి మండల ఇంచార్జ్ కొండగడపల శ్రీనివాస్ మాదిగ, మరియు అర్వపల్లి ఇన్చార్జీలు చెడుపాక గంగరాజు, పోలేపాక అంజయ్య మాదిగ , మద్దిరాల మండల అధ్యక్షులు బరపటి నాగరాజు మాదిగ, నూతనకల్ మండల ఇంచార్జ్ పాల్వాయి పరశురాములు మాదిగ, సీనియర్ నాయకులు ధర్మారపు రామచంద్రయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో నిర్వీర్యం చేసేందుకు గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి నకిరేకల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సుదర్శన్ మాదిగ, జిల్లా కార్యదర్శి కందికంటి యాదగిరి మాదిగ, నకిరేకల్ మండల ఇన్‌చార్జి కొత్తపల్లి సైదులు మాదిగ, నకిరేకల్ మండల అధ్యక్షులు గాదె రాజు మాదిగ, మాదిగ యువ సేన అధ్యక్షులు జిల్లాచంటి మాదిగ ఉన్నారు.

మర్రిగూడ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం మర్రిగూడ మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ పర్యవేక్షకులు పోలే యాదయ్య మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ, దుబ్బా సంజీవ, జిల్లా జంగయ్య, నరసింహ,రవి, రమేష్, పరమేష్,అంబేద్కర్ నవీన్, నరేష్ తదితరులు, పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో చిట్యాల రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నకిరేకల్ నియోజకవర్గ పర్యవేక్షకులు కొమిరె స్వామి, నియోజవం ఇన్‌చార్జి మేడి శంకర్ ,ఎంఎస్‌పీ నాయకులు ఎర్రసాని గోపాల్, పాల కృష్ణ, నోముల పురుషోత్తం, అంబాల ప్రవీణ్ కుమార్, ఉస్కిల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో జనసేన బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జనసేన తుంగతుర్తి నియోజకవర్గ నాయకుడు సిరుపంగి అరవింద్ కల్యాణ్ కోరారు. మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో గురువారం జనసేన కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పులుసు వెంకటేష్, మీసాల మహేష్, అనిల్, శివ, పవన్, సాయి, సంపత్, యాకస్వామి, బూడిద పవన్, సాయి, యాసిన్, శేఖర్, చరణ్, నాగరాజు, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో చిన్ననాటి మిత్రుడు నర్సోజి చనిపోయినందున, 1995 -96 10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ , 17500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి ఇతర పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేవలు ..సంతృప్తితో పాటు ఇతరుల జీవితాలను నిలపాలి

- గుడి కన్నా బడి మేలంటారు అనుభవ విద్యాధికులు
- విద్యా, విజ్ఞాన వెలుగులకు బాటలు వేసిన సుమధుర ఫౌండేషన్
- రూ.2కోట్ల వ్యయంతో పాఠశాల ఆధునిక హక్కులకు నూతన భవన నిర్మాణం
- నేడు (22న) ప్రారంభించనున్న విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ -రామన్నపేట

ధనమున్న ప్రతివారికి సేవా తత్పరత ఉండదు. సేవా గుణం ఉన్నవారికి ధనం ఉండదంటారు. ధనం, సేవా తత్వరత ఉన్న అతి కొద్ది మందిలో గుండా మధుసూదన్ ఒకరు అని చెప్పొచ్చు. గుడి కన్నా బడి మేలు అంటారు అనుభవ విద్యాధికులు, విద్యాభిమానులు. ప్రతి ఒక్కరూ ఏదోరకంగా సేవలు చేస్తూ సంతృప్తి పొందుతూ ఉంటారు. సేవలు మనకు సంతృప్తి ఇవ్వడంతో పాటు ఇతరుల బావి జీవితాల్లో వెలుగులు నింపాలంటారు పెద్దలు, జీవిత అనుభవం పొందిన పూర్వీకులు. అలాంటి కోవకు చెందిన వారే మండలంలోని ఇస్కిళ్ల గ్రామానికి చెందిన గుండా మధుసూదన్ హైదరాబాద్, బెంగళూరు నగరాలలో బిల్డర్ గా స్థిరపడ్డారు. బిల్డర్ గా రాణిస్తూ ఆర్థిక సంతృప్తిని పొందినప్పటికీ ఏదో వెలితి కనిపించింది. తాను పుట్టి పెరిగిన స్వగ్రామానికి సేవ చేయాలని సంకల్పించారు. ఏ సేవ చేసిన అప్పటివరకే వికసిస్తాయని భావించినాయన విద్యా సేవకు మించిన సేవ లేదనుకొని ఇస్కిళ్ల కార్పొరేట్ సోషల్ సర్వీస్ (సీఎస్ఆర్) లో భాగంగా సుమధుర ఫౌండేషన్ పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ విద్యార్థుల్లో విద్యా వెలుగులు నింపాలన్న సదుద్దేశంతో గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఆధునిక హైటెక్ హంగులతో పునర్ నిర్మించాలని సంకల్పించి, గుండా సత్తయ్య మెమోరియల్ పేరుతో సుమారు రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేశారు.

నేడు ప్రారంభించనున్న మంత్రి జగదీశ్ రెడ్డి.

హైటెక్ హంగలతో నిర్మించిన అధునాతన పాఠశాల భవన సముదాయాన్ని నేడు (ఈ నెల 22న) రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించనున్నారు.

పునర్ నిర్మించిన నూతన భవనంలో అధునిక ప్రత్యేకతలు ఇవీ...

11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునాతన సౌకర్యాలతో పునర్ నిర్మితమైన పాఠశాల భవనంలో విద్యార్థుల బోధన కోసం ఏడు తరగతి గదులతో పాటు ప్రధానోపాధ్యాయుడి చాంబర్, ఉపాధ్యాయుల, సిబ్బంది గది, డైనింగ్ హాల్, స్టోరూం, కిచెన్, కంప్యూటర్ ల్యాబ్, రూ 3 లక్షలతో డిజిటల్ గది, డిజిటల్ లైబ్రేరీలో 50వేల రూపాయల విలువైన పుస్తకాలు, ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. ల్యాబ్‌ల కోసం ప్రత్యేక గదులను నిర్మించడంతో పాటు విభాగాల మధ్య వాష్ ఏరియాను ఏర్పాటు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన అధునాతనమైన ఫర్నీచర్, కంప్యూటర్లను, కిచెన్ సామగ్రిని సమకూర్చారు. ఈ భవన సముదాయంలోనే రెండు ప్రత్యేక గదులు అంగన్ వాడీ స్కూల్ పిల్లల కోసం నిర్మించారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేక సామగ్రిని, ఆట వస్తువులను సమకూర్చారు. ప్రతి తరగతిగదిలోనూ డ్యుయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డు లు, ఫ్యాన్లు, లైట్లు బిగించారు. ఆహ్లాదం కోసం ప్రత్యేక గ్రీనరిని ఏర్పాటు చేయంతోపాటు క్రీడా మైదానాలను సిద్ధం చేశారు. తాగునీటి కోసం గంటకు వంద లీటర్ల సామర్థ్యం కలిగిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.

గ్రామీణ విద్యా వెలుగులకు బాటలు వేశారు..... గ్రామస్తులు.

సుమధుర ఫౌండేషన్ చేయూతతో గుండా సత్తయ్య మెమోరియల్ పేరిట గుండా మధుసూదన్ గ్రామంలో ఆధునిక హంగులతో నిర్మించిన నూతన పాఠశాల భవనం అనేక ప్రత్యేకతలు చోటుచేసుకున్నాయని, గ్రామీణ విద్యార్థులకు విద్యా విజ్ఞాన వెలుగు బాటలను మధుసూదన్ వేశారని ఇక మా గ్రామంలో విద్యా కుసుమాలు వెలసిల్లుతాయని ఇస్కిల్లా గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ చిన్నపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకోవాల్సిన పరిస్థితి నుంచి మధుసూదన్ కాపాడారని గ్రామస్తులు తెలిపారు. మా గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు సైతం బడిలో ఉన్న సౌకర్యాలను చూసి ఎవడిలోనే చదవడానికి చెబుతున్నారు.

సంపద ఇవ్వని సంతృప్తిని సేవలు ఇస్తాయి..
సుమధుర ఫౌండేషన్ చైర్మెన్ గుండా మధుసూదన్



నిరంతర శ్రమతో సంపద సమకూరిన సంతృప్తి మాత్రం సమాజ సేవ ద్వారానే లభిస్తుంది. సంపాదించిన సంపదలో కొంత భాగాన్ని పుట్టిన ఊరు కోసం సేవ చేయాలని సంకల్పించాను. కన్నతల్లి లాంటి పుట్టిన ఊరి బాగుకోసం ఎంత చేసినా తక్కువే అనిపిస్తుంది. సామాజిక సేవ కోసం సుమధుర ఫౌండేషన్ అధ్వర్యంలో మా తండ్రి గారైన గుండా సత్తయ్య జ్ఞాపకార్థం ఊరు పిల్లలు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలని ఖర్చుకు వెనుకాడకుండా అదునాతన సౌకర్యాలతో పాఠశాల భవనం నిర్మించాము. విద్యా సేవతో సంపూర్ణ సంతృప్తి కలిగింది.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ - అడ్డగూడూరు

మండల పరిధిలోని బొడ్డుగూడెం, కంచనపల్లి గ్రామాల మధ్య బస్సు బోల్తా పడి అడ్డగూడూరు మండలం చిన్నపడి శాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ మృతి చెందారు విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ అక్కడికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/-రూ: రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు . మరియు అదే బస్సులో ఆ గ్రామానికి చెందిన చుక్క అవిలమ్మ తీవ్రంగా గాయపడింది వారిని కూడా పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటామని, తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి ,అంబటి భాస్కర్ గౌడ్, పురుగుల మల్లేష్, గజ్జి లింగమల్లు, శ్రీను, కృష్ణ రెడ్డి,హారిష్ అఖిల్, కార్తీక రెడ్డి, అఖిల్ ప్రభుతేజ్,తదితరులు పాల్గొన్నారు.

సూదగాని స్వామి మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన టీడీపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి సూదగాని పాండు తండ్రి స్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల ప్రధానకార్యదర్శి పురుగుల నర్సింహ, పనకబండ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని ధర్మయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్ బత్తిని రాజు, నాయకులు కొప్పుల కరుణాకర్ రెడ్డి, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, బుర్ర యాదయ్య, కోల శ్రీనివాస్, బి.యాదయ్య, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర సేవలు ప్రశంసనీయం

ఆలేరు టౌన్ :సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎంబ్రాల్డ్ అధ్యక్షులు నార్ల చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో పోచమ్మ గుడి ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎంబ్రాలుడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, సంఘమిత్ర సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ల పంపిణీ చేశారు. సందర్భంగా సంఘమిత్ర సేవలు మరింత విస్తృత పరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోటగిరి.అమర్నాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ,బోట్ల. పరమేశ్వర్,కంతుల.శంకర్, పసుపు నూరి. వీరేశం, పత్తి. రాములు,పస్తము. ఆంజనేయులు, చుక్క చంద్రయ్య, తునికి. దశరథ, రాజు,ఎగిడి. శ్రీను, దాశి. మహేష్, ఎండి. నబి తదితరులు పాల్గొన్నారు.

23న డీహెచ్‌పీఎస్ ప్రథమ మహాసభ

వలిగొండ రూరల్:ఈనెల 23 నబీబీనగర్ మండలంలో డీహెచ్‌పీఎస్ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు కట్ల యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని కలెక్టర్ పరిధిలో ఈ పథక లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

రాజాపేట: రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ధనంజయ్ తన మొబైల్ ఫోన్ పోయిందని గతంలో ఫిర్యాదు చేశాడు. ఫోన్ ను రాజపేట పోలీస్ వారు CEIR PORTALద్వారా కనిపెట్టారు. రికవరీ చేసి ఆ ఫోన్ ను తేది గురువారం ఎస్ఐ చేతులమీదుగా బాధితుడికి అందజేశారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-రాజాపేట

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.

ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు ఎన్నో ఏండ్లు గా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు వీరికి కనీస వేతనము ,.పెన్షన్ .ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పక్క రాష్ట్రా లైన తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు పశ్చిమ బెంగాల్ కేరళ అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పండుగకు తదితర సౌకర్యాలు కల్పించారని అన్నారు.

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలి ఈఎస్ఐ పెన్షన్ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముందుగా అంగన్వాడి ఉద్యోగులు బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న సిపిఎం నాయకులు కటికల రామచంద్రం

అంగన్వాడి ఉద్యోగ సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, రజిత, గిరెడ్డిపద్మ ,మహేశ్వరి ,దేవిక, భూలక్ష్మి ,శోభారాణి, భారతి, చంద్రకళ ,సుజాత, నిర్మల, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట :అంగన్వాడీలు మన సమస్యల పరిష్కార సాధన కోసం 11 రోజు సమ్మెలో భాగంగా గురువారం సమ్మె శిబిరంలో మోకాలపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వినర్ గొరిగె సోములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా హక్కుల సాధనకోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేస్తున్న అధికారుల వైకరి సరైంది కాదన్నారు. రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్ వాడీ లపై



ఐసిడిఎస్ అధికారులు బయభ్రాంతులకు గురిచేస్తూ సమ్మెకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు. అంగన్వాడీ సెంటర్లు తెరవాలని లేకపోతే తాళాలు పగలగొడతామని బెదిరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. న్యాయబద్ధంగా చేసే సమ్మెకు ప్రజలు బాసటగా నిలవాలన్నారు.

సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంఘీభావం

సమస్యల పరిష్కారం కోసం గత 11రోజులుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్లు, హేల్పర్లకు ఎస్ఎఫ్ఐ మండల కమిటి నాయకులు సంఘీభావం తెలిపి, అనంతరం ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్వీర్యం చేస్తూ గ్రామీణ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. నూతన జాతీయ విద్యావిధానంతో అంగన్వాడీ టీచర్ల భవితవ్యం అందకారంగా మారుతుందన్నారు. విద్యావ్యవస్థకు పునాది అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎస్.ఎఫ్.ఐ అంజడగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, సామాజిక కార్యకర్త వేముల సైదులు, అంగన్ వాడీ మండల అధ్యక్ష,కార్యదర్శులు గురుక లళిత, బాదే మంజుల, బద్రున్నిస, సమత, మేడి పుష్ప, బల్గూరి వసంత, కంటి స్వరూప, బొళ్ళ కవిత, కంచి స్వరూప, అనసూర్య, సరళ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీలు చేస్తున్నటువంటి సమ్మె గురువారంతో 11వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ పాషా మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు పెట్టిన,ఎన్ని ఆటంకాలు కల్పించిన కనీస వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలుపరిచేంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ,పీఎఫ్ సాధించేంతవరకు మా నిరాహార దీక్ష కొనసాగిస్తూనే ఉంటామని అంగన్వాడీ కార్మికులకు భరోసనిచ్చారు.అంగన్వాడి కార్మికుల న్యాయమైన డిమాండ్ వెంటనే అమలుపరిచి దీక్ష విరమింప చేయాలని పాషా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు,కే అరుణ,సఫియా బేగం,జయప్రద,ఫర్విం,జ్యోతి,మల్లమ్మ సుజాత,ధనమ్మ,పార్వతమ్మ,సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వైఖరికి నిరసనగా ఆలేరు పట్టణంలో గురువారం వరంగల్, హైదరాబాద్ జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ



సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ కేరళ,తమిళనాడు, కర్నాటక, అస్సాం పశ్చిమ బెంగాల్లో, రాష్ట్రాల ప్రభుత్వాలు ఇస్తున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి 26వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ .ఇక్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి. పౌల్ , సీఐటీయూ మండల కార్యదర్శి సంగీ.రాజు , డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు తీగల .వెంకటేష్ ,సుధాకర్, పర్వతాలు ,ఆలేరు ప్రాజెక్టు నాయకులు. గంగుల. రమ ,లక్ష్మి, మంజుల ,సంపూర్ణ, విజయ ,ఉపేంద్ర, సరిత ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ -రామన్నపేట

సహకార సంఘాల ఉద్యమ నేత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ యాదగిరి, బీఎస్పీ మహిళా మండల కన్వీనర్ కక్కిరేణి శిరీష అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యజించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కైరం కొండ నాగభూషణం, సిరిపురం గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్స్, ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు జిల్లా వెంకటేష్, సంగిశెట్టి సుదర్శన్, కొంగరి నరసింహ, వనం విటల్, కైరమ్ కొండ నందు, బిఎస్పీ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గునిరాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్:ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి మొదటగా తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహెూన్నత వ్యక్తి బాపూజీ అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం కుల వృత్తుల సహకార సంఘాలను ఏర్పాటుచేసిన మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకారసంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహా, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గ్రంథాలయ అధ్యక్షులు ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు బడుగు మాణిక్యం, గోశిక నర్సింహా, గుర్రం నర్సింహా, అమృతం దశరథ, గోశిక బాలరాజు, కర్నాటి శ్రీశైలం, గుర్రం పాండురంగం, గోశిక రవి, బడుగు జయప్రకాశ్, గోశిక అంజయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ప్రశంసనీయమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల. శ్రీనివాస్, ఆలేరు మాజీ జెడ్పిటిసి సభ్యులు బోట్ల పరమేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భేతి. రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, పాసికంటి. శ్రీనివాస్ , ఆలేరు మాజీ సర్పంచ్. చింతకింది. మురళి ,శంకర్, రాచర్ల.నరసింహులు , డాక్టర్. వెంకులు, గట్టు రాజు, రామ రుషి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లా కేంద్ర గ్రంధాలయం భువగిరిలో కొండా లక్ష్మణ బాపూజీ వర్ధంతని గురువారం నిర్వహించారు .

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ సేవకు అంకితమైన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ జాతిపిత గాంధేయవాది తెలంగాణ తొలి పోరాటం యోధుడుకొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని బీసీ సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఐక్యవేదిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,తెలంగాణ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బెల్లి చంద్రశేఖర్, బాల నర్సయ్య, జోగు ఆంజనేయులు, గద్దె నరసింహ, ఒడిచర్ల కృష్ణ యాదవ్, చిక్క వెంకటేశ్వర్లు ,నరాల జంగయ్య యాదవ్, అనుముల వెంకటరమణ నేత, ముక్క జాగృత్, రాసాల భాగ్యరాజ్, శివ పాల్గొన్నారు.

మోత్కూరు:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి, మోత్కూరు చేనేత సహకార సంఘం, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వేర్వేరుగా గురువారం మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పోచం సోమయ్య,పట్టణ అధ్యక్షుడు ముత్తినేని తిరుమలేష్, రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, బయ్యని రాజు, టి.వెంకన్న, చేనేత సంఘం నాయకులు పాశికంటి లక్ష్మీ నర్సయ్య, పోచం భిక్షపతి, పోచం కన్నయ్య, గుండు ప్రసాద్, గంగుల రాములు, నర్సయ్య, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

'అట్టడుగు వర్గాల మహిళలను మోసం చేయడమే'

- పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు అట్టడుగు వర్గాల మహిళలను మోసం చేసేదిగా ఉందని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత అన్నారు. గురువారం మందనపల్లిలో మండల స్థాయి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ , ప్రజా సంఘాల జనరల్ బాడీ సమావేశం ,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు డొంకెన శ్రీహరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్ట సభలలో రిజర్వేషన్ పట్ల, దోపిడీ పాలక వర్గ పార్టీలు ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయన్నారు. రిజర్వేషన్ లు 15 సంవత్సరాలకే పరిమితం చేస్తూ,అవి కూడా కొన్ని రాష్ట్రాలకు వర్తించే విధంగా తెచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,ప్రజా సంఘాల నాయకులు, పద్మ సుదర్శన్,తమ్మడి అంజయ్య,తమ్మడి మాధవి, కర్రె స్వామి,కడకంచి బీరయ్య,పద్మ శశిరేఖ, తమ్ముడి రమేష్, తమ్మడి ఉమా, కుర్రి మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



బొమ్మలరామారం :అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూపర్‌వైజర్ కరుణ, నాగమణి అన్నారు. మండలంలోని అంగన్వాడీ టీచర్స్ ధర్నా లో ఉన్నందున అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందవలసిన పౌష్టికాహారం బాలింతలుకు, పిల్లలకు, గురువారం తూముకుంట, బండకడిపల్లి గ్రామాల్లో పౌష్టికాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సెక్రెటరీ బాబురావు, వెన్నల, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

వలిగొండ రూరల్:అజాగ్రత్తగా బండి నడిపి వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఏదుళ్లగూడెంకు చెందిన మునుకుంట్ల బాలశెట్టి (50) అదే గ్రామానికి చెందిన మునుకుంట్ల మల్లేష్ అనే వ్యక్తితో కలిసి సైకిల్‌నడిపించుకుంటూ సాయంత్రం ఏడు గంటల సమయంలో వలిగొండ నుండి ఏదుళ్లగూడెం తిరిగి వెళుతుండగా నాతాళ్లగూడెం మాందాపురం గ్రామాలసమీపంలో మోటారు సైకిల్ పై వస్తున్న సోమనబోయిన బలరాం మునుకుంట్ల బాలశెట్టిని వెనుక నుండి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించిగా చికిత్స చేస్తుండగా బుధవారం రాత్రి మృతి చెందాడు. అజాగ్రత్తగా బైక్ నడిపి వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనికుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

అక్రమ అరెస్టులతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించుటకోసంరోడ్డు దిగ్బంధం కార్యక్రమానికి పిలుపు మేరకు ముందస్తుగా చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోయ లింగస్వామి మాదిగను గురువారం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోయలింగ స్వామి మాట్లాడుతూ మాదిగ కులస్తుల ఆగ్రహానికి బీజేపీ భారీ మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఏబిసిడి ఎస్సీ ల వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.అనంతరంసొంత పూచికత్తుపై విడుదల చేశారు.

అండగా నిలిచిన ఎంపీ

నవతెలంగాణ-మోత్కూరు

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు. అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ప్రమాదంలో మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ మృతి చెందింది. పేద కుటుంబానికి చెందిన యాకమ్మ మృతి చెందిన విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎంపీ వెంకట్ రెడ్డి దృష్టికితీసుకెళ్లడంతో స్పందించిన ఆయన వెంటనే రూ.లక్ష సాయం ప్రకటించారు. ఎంపీ వెంకట్ రెడ్డి పంపించిన రూ.లక్ష సాయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. యాకమ్మ భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ, చౌళ్లరామారం సర్పంచ్ నిమ్మనగోటి జోజి, ఎంపీటీసీ ఎం.బాలమ్మ, యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకట్, నాయకులు లింగాల నర్సిరెడ్డి, అంబటి భాస్కర్, ఈదులూరి శ్రవణ్, మొర్రి శ్రీనివాస్, తీగల గోవర్ధన్, బుశిపాక చెన్నయ్య, తుమ్మల యాదవరెడ్డి, బీసు అఖిల్, ప్రభుతేజ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గంలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఈఎన్సీ, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి, అవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందిస్తున్నట్టు తెలిపారు. మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శం అన్నారు. గ్రామాలలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి, సీఈలు చెన్నరెడ్డి, లలిత, ఎస్‌సీలు సురేష్, కృష్ణయ్య, ఈఈలు దనుంజరెడ్డి, ముజిబొద్దిన్, ఎంపీపీలు మాధవరం సునీతజనార్దన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు సలహాదారులు మరుపాకుల సురేష్‌గౌడ్, కంకణాల వెంకట్‌రెడ్డి, లోకసని తిర్పతియ్య, రాజినేని వెంకటేశ్వర్‌రావు, ముత్యాల సర్వయ్య, వెల్లుగురీ వల్లపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ లబ్దిదారులకు పట్టాలు పంపిణీ

నవతెలంగాణ- నాగారం



నాగారం మండల కేంద్రంలోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో ఏర్పాటుచేసిన గృహలక్ష్మీ లబ్దిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ గురువారం పాల్గొని ఎంపికైన 217 లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ద పాలుగా గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరంగా జరుగుతుందని ప్రజలు ఎలాంటి అపోహాలకు గురికా వద్దని సూచించారు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజార్టీతో సీఎం కేసీఆర్ గెలిచి మూడవసారి అధికారాన్ని చేజిక్కించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిడి కిరణ్ కుమార్ తాసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో శోభారాణి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ ఎంపీపీ కూరం మనీ వెంకన్న వైస్ ఎంపీపీ గుంతకండ్ల మనిమాల వైస్ మార్కెట్ కమిటీ చైర్మన్ యారాల రామ్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య గౌడ్ సర్పంచ్ కుంభం కరుణాకర్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు క ల్లెట్లపల్లి ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శులు కొమ్ము అరుణ్ శ్రీలత భవాని శోభన్ సతీష్ వీరేందర్ వెంకటేష్ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

హైవే రహదారి మరమ్మతుల్లో కాలయాపన



- ప్రాణాలు కోల్పోతున్న సామాన్య ప్రజానికం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-వేములపల్లి

హైవే రహదారులపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. దశాబ్దాలు గడిచినా రహదారుల పై ప్రమాదాలను నియంత్రించడంలో విఫలం అవుతున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి కాంట్రాక్టర్లకు అప్పజెప్పిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించినప్పటికీ వారిపై చర్యలు శూన్యమవుతున్నాయి. రహదారుల నిర్మాణంలో హైవే అధికారులు , కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మండల పరిధిలోని అద్దంకి నార్కెట్పల్లి రహదారి మరమ్మతుల్లో కాలయాపన చేయడంతో తరచుగా స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. మండలంలోని శెట్టి పాలెం, బుగ్గ బాయ్ గూడెం, మండల కేంద్రంలో రహదారుల మరమ్మత్తుల చేయడంలో జాప్యం వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఎస్ఎస్పి కెనాల్, బస్టాండ్ వద్ద మరమ్మతు కోసం రహదారిని తవ్వి రెండు నెలలు పూర్తికావస్తున్నప్పటికీ మరమ్మతులు చేయలేదు. మరమ్మతులు చేస్తున్నామని ఇండికేటర్లు ఏర్పాటు చేశారు. ఇండికేటర్లు ఏర్పాటు చేయడంతో ఇరుకు దారి ఏర్పడింది. అసలే మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు లేక వాహనాలు అదుపు తప్పడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇండికేటర్లు ఏర్పాటు చేయడంతోఒక్క వాహనం పోవడానికి మాత్రమే దారి ఉండడంతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల మండల కేంద్రంలో నలుగురికి పైగా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయారు.



హైవే అధికారులు నిర్లక్ష్యంపై వాహనదారులు, స్థానిక గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టోల్ గేట్ల ద్వారా, వాహన టాక్సీల ద్వారా కోట్ల రూపాయలు ప్రభుత్వాలు తీసుకుంటున్నప్పటికి ప్రయాణికుల, వాహన చోదకుల క్షేమం కోసం పాటుపడడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్య తీసుకొని ,మరమ్మతులపై కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లను రద్దు చేయాలని కోరుతున్నారు.

మహిళలను చేర్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

- తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు

నవతెలంగాణ-సూర్యాపేట



నిర్మాణ రంగంలో ప్రధానంగా నిలుస్తున్న మహిళలను సంక్షేమ బోర్డులో చేర్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మహిళా జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో మహిళా కార్మికులకు భద్రత కరువైందని పేర్కొన్నారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు అడ్డాలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాకలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సోంపంగు రేణుక, జిల్లా కోశాధికారి చల్లా జయకృష్ణ ,సహాయ కార్యదర్శి జెడ్ సుజాత, లకావత్ బాలాజీ నాయక్, కరిమల శేఖర్, మాగి లింగయ్య, సోమపంగు వీరబాబు, ఒగ్గు సైదులు, మల్లెపాక నగేష్, మన్నెమ్మ రేణుక ,రజియా, శైలజ, సావిత్రి, పద్మ, మంజుల, నాగమ్మ, ఎల్లమ్మ, స్వరూప, ఆఫీసా బేగం, ప్రియాంక, చంద్రకళ, ఉమా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు పూర్తి చేయించి ప్రజల రుణం తీర్చుకుంటా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



మరొకసారి మునుగోడు ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే 15 టీఎంసీల చర్లగూడెం ప్రాజెక్టు, 7 టీఎంసీల లక్ష్మాపురం ప్రాజెక్టులు పూర్తి చేయించి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించి రుణం తీర్చుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో 7 కోట్ల ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో సరంపేట నుండి దామెర భీమనపల్లి గ్రామానికి బీటీ రోడ్డు, 20 లక్షల ఎంజిఎస్ఆర్ఇజిఎస్ నిధులతో రాజపేట తండా గ్రామ పంచాయతీ కార్యాలయం, అదేవిధంగా కుదభక్ష పల్లి గ్రామం నుండి సాయిబండ తండా బ్రిడ్జికి 45 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం కేసిఆర్ హయంలో పల్లెలన్నీ పట్టణాలుగా విరాజిల్లుతున్నాయన్నారు. ఇతర పార్టీ నాయకులకు కేవలం ఎన్నికలప్పుడే ప్రజలు, ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయని ఎద్దేవా చేశారు. తను ఈ ప్రాంతం వాసినని గెలిచినా ఓడినా నిత్యం ప్రజలతో మమేకమై ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు జిల్లా డైరెక్టర్ నరసింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, సరంపేట సర్పంచ్ వెన్నమల్ల వెంకటమ్మ మధుకర్, దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరి విష్ణు, రాజపేట తండా సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, కె.బి పల్లి సర్పంచ్ సుధాకర్ నాయక్, సరంపేట గ్రామ శాఖ అధ్యక్షులు వర్కాల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులను గోదావరి జలాలతో నింపాలని వినతి



నవతెలంగాణ- భువనగిరి రూరల్

మూసి పరివాహక ప్రాంతంలోని చెరువులను గోదావరి జలాలతో నింపాలని కోరుతూ గోదావరి జిల్లాల సమితి కన్వీనర్ పిట్టల అశోక్ గురువారం కలెక్టరేట్ ఏవో జగన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నదికి సంబంధించిన విషపూరిత కాలుష్యా జలాలు కాల్వలు, గొలుసు కట్టు చెరువుల వ్యవస్థ ద్వారా గ్రామాలకు వస్తున్నాయి. కాలుష్య జలాలతో పండిన ధాన్యం, కూరగాయలు, ప్రాంత పాలకు మార్కెట్లో డిమాండ్ వీపరితంగా పడిపోయిందని, రాబోయే కాలంలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతినే ప్రమాదమున్నదనారు. మూసీ చెరువులలోని చేపలు ప్రతి సంవత్సరం చనిపోయి మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.. చెరువుల్లో, పంట కాలువల్లో పెరిగిన గుర్రపుడెక్క ఆకును తొలగించడం రైతులకు, మత్స్యకారులకు తలకు మించిన భారమై, డ్రోన్ ల ద్వారా క్రిమి సంహారక మందులు స్ప్రే చేసి గుర్రపుడెక్క ఆకును చంపుతున్నారని తెలిపారు. చెరువులు కాలుష్యం తో నిండి కుల వృత్తులు, రైతుల పాలిట శాపంగా మారి గ్రామాలు ఖాళీ చేసి పట్నం వలసపోయే పరిస్థితులు వచ్చాయనారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో గోదావరి జలాలతో నింపడానికి తగు ప్రణాళికలు రూపొందించి యాదాద్రి భువనగిరి జిల్లాను కాలుష్యం బారినుండి కాపాడాలని వ్యవసాయం, కుల వృత్తులను రక్షించాలని కోరారు.

వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేయాలి

- వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ జేఏసీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



వైద్య విధాన పరిషత్‌ను రద్దుచేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీ సేస్ మార్చాలని కోరుతూ వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రికార్డులు ప్రదర్శిస్తూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని, మెడికల్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయినా టీవీ విపి, వైద్యశాలలలోని ప్రమోషన్ పోస్టులను యధావిధిగా ఉంచి ప్రమోషన్స్ ఇవ్వాలని ముక్త కంఠంతో కోరారు. టీవీవీపీకి అవసరం ఉన్న పోస్టులను క్రియేట్ చేస్తూ స్టాప్ రిస్ట్రక్చర్ చేయాలని,వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల కార్యాచరణ సమితి. వైద్య సిబ్బంది డాక్టర్. నిఖిల, డాక్టర్ .ప్రసాద్, హేడ్ నర్స్ సుభాషిని, మంజుల ఫార్మసిస్ట్ -2 చిమ్మి శివ కుమార్,సుజాత ,విజయలక్ష్మి ,మురళి ,గణేష్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి



- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

న్యాయవాదులు తమ వృత్తిలో ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది యడ్లపల్లి వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎంపీపీ చింతా కవిత, సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వేజెళ్ళ రంగారావు, తమ్మినేని హనుమంతరావు, శ్రీనివాసుల శ్రీనివాసు, ఈదుల కృష్ణయ్య, సాధు శరత్ బాబు, ఎం వీ ఎస్ శాస్త్రి, ముల్క వెంకటరెడ్డి, చల్లా కొండల్ రెడ్డి, అక్కిరాజు యశ్వంత్, రహీమ్, కే ఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ జేఏసీ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 26న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను నల్లగొండ డిపో జేసీ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాసాని వెంకటయ్య కందుల నర్సింహ ఎస్ఆర్సీ రాజులు పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం పట్ల కార్మిక వర్గం తరపు నుండి అభినందనలు తెలుపుతూ విలీనం కంటే ముందే న్యాయమైన డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధనకై తలపెట్టిన మహా ధర్నాకు ఆఫ్, స్పెషల్ ఆఫ్‌లో ఉన్న కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలే మా అజెండా...

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నవతెలంగాణ- రామన్నపేట

సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించడమే ఎజెండాగా ముందుకెళ్తున్నామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో గురువారం వివిధ పార్టీల నుండి జక్కుల యాదగిరి అధ్వర్యంలో 10కుటుంబాలు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వర రావు లు జక్కుల యాదగిరి, అనంతోజు నరసింహ చారి, పోలెబోయిన మల్లయ్య, ఉప్పలపల్లి లక్ష్మయ్య, పావిరాల నరసింహ, దుదిమెట్ల అశోక్, నీలమ్మ, అన్నపూర్ణ, నాంపల్లి శ్రీను, మత్స్యగిరి, కన్నెబోయిన శివ లకు గుమ్మడి నర్సయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వర రావు లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో పేద ప్రజలకు బతుకులేకుండా చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వర రావు, ఉమ్మడి జిల్లా బాధ్యులు కొత్తపల్లి శివ కుమార్, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ నాయకులు కందుకూరి కొండయ్య, నర్సయ్య, ఐఎఫ్టియు నాయకులు భూక్యా రాంజీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్, ఇమ్యునైజేషన్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

వ్యాక్సిన్, ఇమ్యునైజేషన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం టీఎన్జీవో భవనంలో ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో స వ్యాక్సిన్ మరియు ఇమ్యునైజేషన్ పై అవగాహన కార్యక్రమం ఆశా కార్యకర్తలకు నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు టీకాలు వేయించడంలో ఎక్కడా డ్రాపౌట్స్ లేకుండా తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, డాక్టర్. నవీన్ , ఎస్తేరా రాణి లు అవగాహన కల్పించారు. హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ. శివలింగం సమన్వయం చేశారు. ఈకార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ఉద్యమ కారులు ఎండి. కుర్షిద్ పాషా, డిహెచ్ఎన్, పెద్దలక్ష్మిఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు మాధవి, చంద్రకళ, ప్రేమలత, మాధవి, కవిత, స్వప్న శ్రావణి, ఆశాలు పాల్గొన్నారు.

మహిళా బిల్లులో రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

మహిళా బిల్లు తెచ్చిన మోడీ ప్రభుత్వం దాంట్లో రిజర్వేషన్లు అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్లు చేయకుండా అమలు చేయాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధమవుతుందని, దేశ జనాభాలో 80 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు మహిళా బిల్లులో రిజర్వేషన్లు ఇవ్వకుండా బిల్లు చేసి అమలు చేస్తామనడం బహుజన కులాలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోబోమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిజర్వేషన్లు తీసే ప్రయత్నం చేస్తుందన్న ఆరోపణలు ఉన్నందున మహిళా బిల్లులో రిజర్వేషన్లు అమలు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని, అప్పుడే బహుజన కులాలు నమ్ముతాయని తెలిపారు.

ఓటు వజ్రాయుధం

- కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ పేర్కొన్నారు. నార్కట్‌పల్లి పట్టణ శివారులో గల కామినేని వైద్య విద్యా కళాశాలలో గురువారం కామినేని మెడికల్ కళాశాల విద్యార్థులకు స్వీప్ (సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి భారత పౌరుని ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత వచ్చే ఎన్నికలలో క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ప్రజల ప్రయోజనం, మన ప్రాంత అభివృద్ధి, సమాజానికి మంచి చేసే నాయకులని ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవచ్చు అన్నారు. ఒక వేల పోటీ చేసే అభ్యర్థులు నచ్చనట్లయితే నోటాను ఉపయోగించవచ్చు అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటరుగా నమోదు చేసుకొని వారు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బాధ్యత నిర్వహిస్తున్నందున ఈ నియోజకవర్గ పరిధిలోనే కామినేని మెడికల్ కళాశాల ఉన్నందున మీరంతా ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. ఒకవేళ తమ ఓటు ఇతర నియోజకవర్గంలో ఉంటే ఇక్కడికి మార్చుకోవచ్చు అని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ విద్యార్థులచే జిల్లా కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటింగ్ విధానం గురించి డాక్టర్ వర్షిత్, సిహెచ్. వైష్ణవిలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డెమో ఈవీఎం మిషన్లు, వీవీ ప్యాట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కలిగించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణపై అధికారులు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శృతి మహంతి, తాసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలివెల గ్రామంలో 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ఒక కోటి 70 లక్షల వ్యయంతో కచలాపురం నుండి కిష్టాపురం వరకు బీటీ రోడ్డు రెన్యువల్ జక్కుల వారిగూడెం గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీకి శంకుస్థాపన తోపాటు అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పట్టణాలతో పాటుగా గ్రామాల అభివృద్ధికై బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, పంచాయతీ రాజ్ డీఈ రఘుపతి, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుబండా పురుషోత్తం రెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పలివల ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య, ఊకోండి ఎంపిటిసి పోలగోని విజయలక్ష్మి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు గడ్డ కేసీఆర్‌కు అడ్డా

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



ఆలేరుగడ్డ కేసీఆర్‌కు అడ్డా అని డీసీసబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం, పట్టణంలోని గొంగిడి నిలయంలో మోటకొండూరు మండలం కాటేపల్లి, అమ్మనబోలు గ్రామాలనుండి 300 మంది కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన యువ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. గొంగిడి మహేందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు అంటేనే బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అన్నారు. పార్టీలో చేరిన వారిలో కాటేపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు పల్లపు అంజయ్య, శివరాత్రి రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు శివరాత్రి వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ కొడుతల లక్ష్మయ్య, గడ్డం సిద్ది రెడ్డి, కానుగంటి అనిల్, పల్లపు వెంకటేష్, బీఎస్పీ నాయకులు గంధమల్ల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజిరెడ్డి, పల్లపు రవి, పల్లపు బక్కయ్య పెంటయ్య, మామిడి మదర్, అమ్మనబోలు గ్రామం నుండి జనసేన నాయకులు క్యాసగాల్ల శ్రీకాంత్, బిఎస్‌పిఎక్స్ ప్రెసిడెంట్ ఎర్రవెల్లి శ్రీకాంత్, జనసేన నాయకులు క్యాసగల్ల సురేష్, సిరిగిరి రమేష్, బక్క నరేష్, మామిడాల హరీష్, పర్వతం శ్రీను, బీఎస్పీ నాయకులు సాయి, కావటి శ్రీధర్, దయ్యాల శ్రీకాంత్, కళ్లెం కుమార్, ఎడవల్లి భాస్కర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీపల్లా వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ మల్లేష్ యాదవ్, కాటేపల్లి సర్పంచ్ మంత్రి రాజు, అమ్మనబోలు సర్పంచ్ నర్మదా భాస్కర్, మండల యూత్ ప్రెసిడెంట్ బీసు కృష్ణంరాజు గౌడ్, కార్మిక విభాగం మండల అధ్యక్షులు కానుగంటి సోములు, కాటేపల్లి పాల సంఘం చైర్మన్ మంత్రి రాజమల్లు, మాజీ చైర్మెన్ పాల సంఘం గడ్డం నర్సిరెడ్డి, మాజీ పాల సంఘం చైర్మెన్ మంత్రి దేవయ్య, మండల యువ నాయకులు లవన్ రెడ్డి, కాటేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కానుగంటి కొండయ్య, అమ్మనబోలు గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి, కోల కృష్ణ, అమ్మనబోలు ఉపసర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేసీఆర్‌తోనే రాష్టాభివృద్ధి సాధ్యమౌతున్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకు చెందిన 200 మంది కార్యకర్తలు వైస్ ఎంపీపీ అమరావతి సైదులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలకు ఆయన పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచ్ రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు గృహ లక్ష్మి వరం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-నూతనకల్



అర్హులైన పేద కుటుంబాలకు గృహలక్ష్మి పథకం వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఇల్లు లేని పేద కుటుంబాల గృహలక్ష్మి పథకం వర్తింపజేసినట్లు తెలిపారు . మహిళల పేరు న గృహ నిర్మాణానికి మూడు లక్షల రూపాయలను గృహలక్ష్మి పథకం కింద అందచేస్తున్నట్లు తెలిపారు..దరఖాస్తు చేసుకున్న ఇంటి స్థలం కలిగిన ప్రతి మహిళకు గృహలక్ష్మి పథకం అందుతుందని ఈ పని విడతల వారీగా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ఆర్డీవో వీర బ్రహ్మాచారి,పిడి కిరణ్ కుమార్, ఎంపీడీవో ఇందిరా, డిటి శ్రీధర్ నాయక్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, నాయకులు గాజుల తిరుమలరావు,తాడూరి లింగయ్య,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవంగా బతికేందుకు డబుల్ బెడ్ రూమ్ పథకం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



పేదలు ఆత్మ గౌరవంగా బ్రతికెందుకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకం తీసుకోచ్చారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 25 ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్‌రావు, నట్వ గిరిధర్, ఉజ్జిని నరేందర్‌రావు, దండెకార్ ప్రసాద్, ఎల్లంకి అశోక్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత బంధు ఇవ్వాలి



నవతెలంగాణ -వలిగొండ

దళిత బంధు పథకంలో రాజకీయాలతో సంబంధం లేకుండా లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించినఆ పార్టీసమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకంలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు నిరుపేదలైన దళితులకు ఇవ్వడానికి ప్రవేశపెట్టిందా? లేక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిందా దీనికి వలసలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నిరుపేదలైన లబ్ధిదారులకు రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి ,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ , నాయకులు దయ్యాల సత్య రాములు పాల్గొన్నారు.

విలీన ప్రక్రియకు ముందే సమస్యలు పరిష్కరించాలి

- చలో ఇందిరాపార్క్ మహాధర్నాకు కార్మికులు తరలి రావాలంటూ జేఏసీ పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియకు ముందే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న తలపెట్టిన ఛలో ఇందిరాపార్క్ మహాధర్నాకు కార్మికులు భారీగా తరలిరావాలని రీజియన్ జేఏసీ కన్వీనర్ బత్తుల సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డిపోలో మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు 10 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదని 2017, 2021 వేతన ఒప్పందం జరగక పోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఉండవని ఈ వేతన సవరణ పట్ల ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండు చేశారు. 2013 వేతన ఒప్పందం బకాయిలు ఇవ్వాలని, సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన 1078 కోట్లు చెల్లించి సీసీఎస్‌ను బతికించాలని పేర్కొన్నారు.170 నెలల డీఏ ఏరియల్స్ చెల్లించాలని, పీఎఫ్,యస్. ఆర్.బి.యస్ యస్.బి.టి ట్రస్టులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ కోరారు. తాము అడుగుతున్న ఈ డిమాండ్స్ పరిష్కారం కాకుండా, విలీనం మాత్రమే జరిగితే 43000 ఆర్టీసీ కార్మిక కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ కన్వీనర్స్ ఎన్. సి సైదులు, ఉప్పు లక్ష్మయ్య,రమేష్, పర్శరాములు, వెంకటేశ్వర్లు, సైదులు,చక్రపాణి, చైతన్య పాల్గొన్నారు.

నిడమనూరునూ ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-నిడమనూరు



నిడమనూరునూ ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండల కేంద్రం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని విధులు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువతలో క్రీడా నైపుణ్యం పెపొందించుకునెల ఉండేందుకు ఓపెన్ జిమ్ మిని స్టేడియం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజల సౌకర్యార్థం నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వం లో రాష్ట అభివృద్ధి వేగంగా ముందుకూ వెళుందని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మా, సలహాదారుడు బోల్లం రవి, పార్టీ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, దాసు, బోళ్ళం సైదులు, గన్నేపాక లక్ష్మణ్, కొ ఆప్షన్ సభ్యులు షేక్షు సలీం, పేదమామ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

నవతెలంగాణ -తుర్కపల్లి



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత పై అసత్యమైన, నిరాధారమైన ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం 72వ సర్వే నెంబర్ లో 108 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించిందని అందులో 47 ఎకరాల భూమి ప్రభుత్వం వద్ద ఉండగా మిగతా భూమిని రైతుల నుండి సేకరించిందన్నారు .రైతులకు ఎకరానికి 17 లక్షల 50 వేల రూపాయల చొప్పున పరిహారం అందించిందన్నారు .ఈ సర్వే నెంబర్లో రైతుల పేరున మిగిలి ఉన్న 15 ఎకరాల భూమి ఎమ్మెల్యే కబ్జా చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆరోపించడం పై మండిపడ్డారు. మండల కేంద్రంలో నిరూపించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరాధార ఆరోపణలు చేసిన అయోధ్య రెడ్డిగా భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పరువు నష్టం ధావా వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ,ఎంపీటీసీ సభ్యులు గిద్దే కర్ణాకర్ ,సర్పంచులు ఆంజనేయులు, నాంసాన్ సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కోంద్ర ముత్యాలు, చెక్కల మల్లేశం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని వెంకటేష్ ,నాయకులు చంద్రమౌళి, రాజు శ్రీకాంత్ ,గుండ ప్రభాకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని గురువారం పట్టణ కేంద్రంలోని గణేశ్ నగర్ కాలనీ ప్రజలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మన్నె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు, ఇటుకబట్టీల్లో పనిచేసే వలస కార్మికుల పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న హర్షవర్ధన్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి సుర్కంటి భుజంగరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు వాచస్పతి, డి.వెంకటాచారి, లక్ష్మయ్య, ప్రశాంత్‌కుమార్, బొబ్బల పెద్దిరెడ్డి, వెంకటాచారి, పాండు, రాంరెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

27న వ్యవసాయ మార్కెట్ అద్దె షాపుల బహిరంగ వేలం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన అద్దె షాపులకు (షట్టర్లు) ఈనెల 27న బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు మార్కెట్ కార్యదర్శి ఉమా మహేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది షాపులను సంవత్సరం పాటు అద్దెకు వేలం నిర్వహిస్తున్నామని, షాపులను రిజర్వేషన్ల వారీగా కేటాయించామని, 4 షాపులను జనరల్ కేటగిరి, మూడు షాపులను బీసీలకు, రెండు షాపులను ఎస్సీలకు, ఒక షాపును ఎస్టీలకు కేటాయించామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ. వెయ్యి చెల్లించి దరఖాస్తు ఫారంను పూర్తి చేసి, మార్కెట్ కమిటీ పేరున రూ.20 వేల డీడీ తీసి దరఖాస్తుతో జత చేసి ఈనెల 26న సాయంత్రం 5 గంటల వరకు మార్కెట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

జిల్లాస్థాయి క్రీడలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-చౌటుప్పల్



67వ పాఠశాలల క్రీడల సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముసుకు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో క్రీడల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.నిఖిల్‌రెడ్డి అండర్ 17 కబడ్డీ విభాగంలో, ఖోఖో అండర్ 14 విభాగంలో ఆర్.అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని మండల క్రీడల కార్యదర్శి బిక్కు తెలిపారు. విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ క్రీడా ఉపాధ్యాయుడు అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

వికలాంగుల హక్కుల చట్టం అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాశ్, ఉపేందర్

నవతెలంగాణ - భువనగిరి

వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వరూపంగా ప్రకాశ్, వనం ఉపేందర్ డిమాండ్ చేశారు.గురువారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలన్నారు. 2016 ఆర్‌పిడి సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి చైర్మెన్; సభ్యులను నియమించాలన్నారు. ధరల పెరుగుదలకనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న 4016 నుండి రూ. 10 వేలు కు పెన్షన్ పెంచాలని,. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపల్లి స్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్త లలిత జిల్లా నాయకులు కొండాపురం మనోహర, కటక అంజన్ శ్రీ, నాగయ్య, నాయకులు సత్య నారాయణ, మమత నర్సమ్మ కొమ్ము పోశయ్య పాల్గొ న్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సురపల్లి శివాజీ,వంగరి రఘు, మేకని రామకృష్ణ,విడం సాయి కిషోర్, మేకని యాదగిరి, విడం వెంకటేశం, చిలుకూరి శ్రీను,మణుపురి దాసు,దోర్నాల సత్యనారాయణ, విడం వెంకటేశం,గంజి అశోక్, లక్ష్మీనారాయణ,బొల్ల అంబరీష, గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ



మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 25న చండూర్‌లో నిర్వహించే" అగ్రకుల పార్టీలకు బానిసలం కాదు-మహనీయుల వారసులం" రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉత్సవాల కమిటీ మర్రిగూడ నాయకులు నాగిళ్ల మారయ్య అధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు నియోజకవర్గ చైర్మెన్ మల్గ యాదయ్య, ఇంచార్జ్, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ, అమరవీరుల సాధన సమితి అధ్యక్షులు కోరే సాయిరాం, బీసీ నాయకులు అంబళ్ల రవిగౌడ్, శ్రీనివాస్‌చారి, వెంకటాచారి, రాచకొండ బుద్ధ ట్రస్ట్ వ్యవస్థాపకులు గిరి నరసింహ, సందీప్ యాదవ్, పాండుగౌడ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

ఇటీవల ఆర్థిక సమస్యలతో మృతి చెందిన మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన దామెర అబ్బయ్య కుటుంబ సభ్యులను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వర్కాల వెంకటేష్, గ్రామ సర్పంచ్ వెనమల్ల వెంకటమ్మమధుకర్, వెనమళ్ల నర్సింహ, దామెర రాములు, సంగెపు గిరి నేత, దామెర సత్తయ్య, దామెర ముత్తయ్య, ఎడ్ల మల్లేష్, నక్క యాదయ్య, వర్కాల శివకుమార్ తదితరులు, పాల్గొన్నారు.

'ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేయాలని బీజేపీ నాగార్జునసాగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి నల్లగొండ డీఎంహెచ్ఓకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు పాండునాయక్, జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, చంటి తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతో గణేష్ నిమజ్జనం జరగాలి

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

భక్తి భావంతో గణేష్ నిమజ్జనం జరపాలని ఏసీపీ శివరాంరెడ్డి అన్నారు. గోధుమ కుంట చెరువుకి గణపతి మొదటి నిమజ్జనం పట్టణానికి చెందిన సినీ డైరెక్టర్ ముప్పిడి సత్యం దంపతులు, ఏసీపీ శివరాం రెడ్డి చేతుల మీదుగా గణేష్ నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట శ్రీను , పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ సందర్శన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆ లేరు పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే, తెలంగాణ బ్యాక్వర్డ్ హాస్టల్ ని, ఆలేరు పురపాలక చైర్మన్ వస్పరి శంకరయ్య గురువారం పరిశీలించారు. సందర్శించి ప్రణాళికను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడరు. ప్రిన్సిపల్ తో చర్చించి హాజరు పట్టికను చూసి పాలుసూచనలు సలహాలు ఇచ్చరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్, పత్తి .వెంకటేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గౌడసంఘం అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్-వరలక్ష్మీ, బత్తుల విప్లవ్‌గౌడ్-వాణి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్‌గౌడ్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, తాడూరి శిరీషపరమేశ్, ఎంఎస్.గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉత్సవకమిటీ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామి, ఉష్కాగుల నాగరాజు, సందగల్ల నాగరాజు, చెరుకు లింగస్వామి, వర్కాల రవిగౌడ్, పబ్బు శ్రీకాంత్, చింతకింది గణేశ్ పాల్గొన్నారు.

అప్పుల బాధతాళలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన పోషగోని వెంకన్న గత కొన్ని రోజుల క్రితం అప్పుల బాధను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గురువారం వెంకన్న మృతదేహానికి పూలమాలవేసి మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సైదులు , కొంపల్లి సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్ , సీనియర్ నాయకులు దోటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు రైతులకు పంట రుణాలను అందివ్వాలి

•కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి రుణమాఫీ పొందిన రైతులందరికీ పంట రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ సూచించారు. గురువారం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు, మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని బ్యాంకర్లందరూ రైతుల ఖాతాలను వెంటనే రెన్యువల్ చేసి పంట రుణాలను మంజూరు చేయాలని కోరారు. కంట్రోలింగ్ అధికారులు కూడా తమ బ్రాంచ్ లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు అందరు కూడా బ్యాంకర్లను సమన్వయం చేసుకొని రైతులకు పంట రుణాలు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను బ్యాంకులు పాటించి రైతుల బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది నేరుగా రైతులను బ్యాంకర్ల వద్దకు తీసుకువెళ్లి రుణాలు వెంటనే అందేలా అన్ని చర్యలు తీసుకొని నివేదికలు రోజువారిగా సమర్పించాలని ఆదేశించారు. ఈ నెల 29వ తేదీ వరకు ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులను హెచ్చరించారు. అనంతరము వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల స్టాకు, సరఫరా, పంపిణీ పై చర్చించారు. రబీ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ జేడీని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ కట్టడాల వెనక ఉన్న హస్తం ఎవరిది?'

నవతెలంగాణ-మునుగోడు



అసైన్డ్ భూములలో అక్రమ కట్టడాలు చేపట్టకూడదని అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలను కట్టించేందుకు ప్రోత్సహిస్తున్నది ప్రజాప్రతినిధుల, అధికారుల అని మండల యువకులు మందుల సైదులు, పందుల సురేష్ ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలో రెండు చోట్ల అక్రమ కట్టడాలను నిర్మిస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సాగు కోసం ఉపయోగపడాల్సిన కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములు అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు చేపడుతుంటే ఆపవలసిన అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. అక్రమ కట్టడాల వెనుక బలమైన నాయకులు, ప్రజాప్రతినిధులు ఉంటే అధికారుల కనుసైగలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణ చేశారు. అక్రమ కట్టడాలను నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన పట్నపు మణిపాల్, వనం మల్లికార్జున్, బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాల్‌నాయక్ అన్నారు. గురువారం కుర్మపల్లి గ్రామానికి చెందిన పట్నం మణిపాల్, వనం మల్లికార్జున్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారి వెంట బీజేపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, దావ శ్రీనివాస్, పిప పల్లి మండల అధ్యక్షులు మల్గిరెడ్డి వెంకట్‌రెడ్డి, వట్టేపు గోవర్ధన్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మునుగోడు



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. గురువారం మునుగోడు మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 28 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరహాదిక సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

నాణ్యమైన పండ్ల మొక్కలను ఉత్పత్తి చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రైతులకు నాణ్యమైన బత్తాయి, నిమ్మ ,వివిధ రకాల పండ్ల మొక్కలను ఉత్పత్తిని వృద్ధి చేసి రైతులకు అందజేయాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి ఉద్యాన వన పరిశోధన స్థానం రీసెర్చ్ పరిశోధన అధికారులు ధోనియాల చెరువు నందు ఉద్యాన వన పరిశోధన కేంద్రం మొక్కల ఉత్పత్తి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరుబావి పైప్ లైన్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగవాన్, పరిశోధకులు డాక్టర్ వీ. సుజాత, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్ రాజా గౌడ్, ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండశాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో రూ.2.55కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ ఎన్నిమల్ల నిర్మల, మానాగవరం ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగవరం నరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం బీసీ గురుకుల పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, కంకణాల వెంకట్ రెడ్డి, వేల్పుగురి వల్లపురెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, ఆర్‌సీఓ షేకిన, ప్రిన్సిపాల్ రజిత, గోపాలకృష్ణ, చంద్రయ్య, బోడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నవతెలంగాణ-హలియా



మలిదశ ఉద్యమ కెరటం బీసీల ఐక్యత కోసం నిర్విరామంగా శ్రమించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఓబీసీ పట్టణ అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన అధ్యక్షతన మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజరమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీను, పొదిల కృష్ణ, మైనార్టీ అధ్యక్షులు మజాహర్, కౌన్సిలర్ సుధారాణి, పాంపాటి శ్రీను, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, తక్కెలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని చండూరులో గురువారం పద్మశాలి నాయకులు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోడి వెంకన్న ,గుంటి వెంకటేశం, మార్కండేయ దేవాలయం చైర్మన్ రావిరాల నగేష్, మాస్టర్ వీవర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీను, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, భావనా ఋషి యూత్ అధ్యక్షుడు గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని 10, 16వ వార్డులలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద గురువారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.